REGD. NO. M 3152

20- 2 - 53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి | మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక |
| --- | --- | --- |
| 25 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | 8 |


## సమైక్యత సాధించిన సత్ఫలితం.

### పుత్తూరులో కాంగ్రెస్ అభ్యర్థి అఖండవిజయం

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలమధ్య నేరుగా జరిగిన పోటీలో కాంగ్రెసు అభ్యర్థి 12,933 ఓట్ల మెజారిటీతో అఖండవిజయంపొందాడు. పుత్తూరు కాంగ్రెసు అభ్యర్థి ఆర్. బి. సుదర్శనవర్మగారికి 25,953, కమ్యూనిస్టు జి. శివయ్యగారికి 13,026 ఓట్లు వచ్చాయి. ప్రజాస్వామ్యవర్గాలమధ్య సమైక్యతుంటే ఎప్పుడూ ఇలాటి సత్ఫలితమే వుంటుంది.

ఈనాటికైనా ఆంధ్రలోని అన్ని ప్రజాస్వామికవర్గాలు ఒకటిగావాలని ఈ ఎన్నిక గుణపాఠం నేర్పుతున్నది.

# ఇంతకూ ప్రకాశంగారు ఏపార్టీకి చెందినట్టు?

"ప్రకాశంపంతులుగారు ఏపార్టీకి చెందినట్టు?"

ఈ ప్రశ్న మొన్న పంతులుగారి నెల్లూరు ఉపన్యాసం విన్న ప్రతిఒక్కరు అడగదగిన ప్రశ్నార్థకం. (వీరి నెల్లూరు ఉపన్యాసం ఈ సంచికలోనే వేరొక చోట ఇయ్యబడింది)

—నన్ను ఆడుక్కోపోయిన కాంగ్రెస్‌లో వుండమంటారు ఆపెహూ)' అని ఒకసారి

—'నేను కాంగ్రెస్‌లోకి పోయేది ఎవరికి నాకే తెలియదు కాని దాన్ని బాగుచేయాలనే వాళ్ళల్లో నేనొకణ్ణి' అని ఇంకోసారి.

—'నేను ప్రజాపార్టీని ఆర్గనైజ్ చేయడానికి వచ్చాను' అని అంటూ 'అదీ మట్టిలో కలిసిపోయేస్థితివచ్చింది' అని మరో సారి పంతులుగారన్నారు.

ఇన్ని ఒక్కి వాక్యాలు ఒకేసభలో పరస్పర విరుద్ధంగా చెప్పిన పంతులుగారు యింతకూ ఏపార్టీకి చెందినట్టు?

ఆయన ఉపన్యాసధోరణిని గమనిస్తే, ఆయన నోటినుండి వెల్లి వాటుకుంటాని, ప్రస్పష్టమైన అభిప్రాయం కనిపించదు.

ఆయన ధోరణంతాగూడా కేవలం వ్యక్తిగతం. ప్రకాశం పార్టీ, ప్రజలే ప్రకాశమన్నట్టు, ప్రకాశంగారికి ప్రకాశంపార్టీయే అని చెప్పుకోవలసివుంటుంది.

'నేను' అనేది తప్ప ఆయన నోటినుండా మరొకటిరాదు. నేను చేశాను, నేను చెప్పాను, నన్ను అనుసరించండి అని చెప్పడంతప్ప, మనం ఫలాని పార్టీ, మనది ఫలాని ఆశయం, దాని కొరకు మనందరం పని చేస్తామనేతత్వం ఆయనలో ఎక్కడా కనుపించదు.

రోజురోజుకు పంతులుగారి ఉపన్యాస ధోరణి సభ్యతకు దూరమౌతుండడం విచారకరం. మొన్న ఉపన్యాసం చూడండి. మద్రాసు తెలుగు దినపత్రికలన్నీ దుర్మార్గపువాళ్ళవాడారు. అవి అంతంలేకుండాపోతాయని, దొంగపత్రికలని, ప్రజల వార్తలు ప్రకటించవని....ఏమేమో మాట్లాడారు. ఇక రాజగోపాలాచారిని, కాంగ్రెస్ అగ్రనాయకులను ఎంతనీచంగా మాట్లాడారో వేరుగా చెప్పనక్కరలేదు. ఎంతో ఉద్రేకవ్యత్రయుతమైన సంభాషణలైతే బాధపడవల్సింది లేదుగాని, పబ్లిక్ మీటింగులలో, వేలకొలది ప్రజలు హాజరైయుండేచోట, నాయకుడనే వ్యక్తి యీవిధంగా మాట్లాడడం ఎంత అసభ్యమో చూడండి.

ఆయన మాట్లాడేదేమంటే, సభకు వచ్చివున్నవారు, విజ్ఞానులు అంతమంది వుంటారు గదా, ఆ మాటలు విని పల్లెటూరు పెద్దరికాగుల వాళ్ళలాగా చంక లెగరేస్తూ ప్రక్క... నిలిగొట్టు నవ్వేవారుగాని, దానికి విచారించేవారుండరు. ఇది వింతో; విపరీతమో నాకు అర్థంగాదు.

⁂ ⁂ ⁂

మద్రాసు తెలుగు దినపత్రికలు ప్రజల

● కొరత 5 వ పేజీలో

## మనరాష్ట్రంలో భారత అధ్యక్షుడు



### ఆంధ్రదేశంలో ఒక్కరోజే!

భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ 15 తేది నుండి చెన్న రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. 15 తేది విశాఖపట్నంలో దిగి, 16 తేది అచ్చటినుండి తర్వాత కోయంబత్తూరు, మధుర వగైరా ప్రదేశాలు చూస్తున్నారు.

రాష్ట్రం ఏర్పడేలోగా ఆంధ్రనాయకుల సమైక్యం కమ్మని రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షుని కార్యక్రమం నిర్ణయించడంలో మద్రాసు ప్రభుత్వం కేవలం తమిళనాడునే దృష్టిలో పెట్టుకోవడం విమర్శనీయం.

# ప్రజాస్వామ్యశక్తుల సమైక్యతావశ్యకత:-జరుగుతున్న ప్రయత్నం

ప్రజాస్వామ్య శక్తుల సమైక్యతావశ్యకతను పుత్తూరు ఎన్నికతర్వాత అందరూ గుర్తిస్తున్నారు.

అనంతపూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ శేషారెడ్డిగారు రాయలసీమ మహాజనసభ తరఫున ఐక్యతాకృషికి సంకల్పించినట్లు ప్రకటించారు.

ప్రజాపార్టీ శాసనసభ్యుడు ప్రగడ కోటయ్యగారుకూడా ఈ ఐక్యతా విజ్ఞప్తి చేశారు.

ముందు ఈ ఐక్యతా అవసరాన్ని గుర్తించిన గౌరవం లోక్‌పార్టీకి, రంగాగారికి దక్కుతుంది. లోక్‌పార్టీ, మధ్యలో ఎన్ని అవరోధాలొచ్చినా, కాంగ్రెస్‌లో విలీనమై, ఆంధ్రలో ప్రజాస్వామ్య శక్తులకు ఎనలేనిబలం చేకూర్చగలదని మా విశ్వాసం. కొంతకాలంనుండి రాజకీయాలకు దూరంగా వుంటున్న ఓబులరెడ్డి ప్రభృతులు రంగంలోకిదిగి తీవ్రంగా కృషిచేస్తున్నపుడు, ఐక్యతసాధించగలరనే మా విశ్వాసం.

లోక్‌పార్టీయేగాక కె. యం. పి. శాసనసభ్యులలో కొందరుకూడా, లోక్‌పార్టీతో పాటు కాంగ్రెస్‌లో కలియగలరని వూహిస్తున్నారు. బహుశా ప్రగడ కోటయ్య, ఆదినారాయణరెడ్డి మున్నగువారు చేరవచ్చని మా వూహ.

ఏమైనా ఆంధ్రలో ప్రెసిడెంటు పరిపాలన అవసరం వుండదు. ప్రజాస్వామ్య ప్రభుత్వం-అంటూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుంది.

అలసింపకుడు — వేగిరపడుడు

## నూతన వధూవరులకు నూతన వస్త్రాలంకరణము ప్రప్రధానము

వివాహముహూర్తములకుగాను మంచి మంచి రకములు లెక్కకుమించి వచ్చివున్నవి — ఒక్కసారి దయచేయండి.

మావద్ద

మీకు కావలసిన బెంగుళూరు - ఆరణి - కంచివరము - పట్టు చీరెల రకాలు, కోయంబత్తూరు - మధుర - వరయూరుపగైరా నూలు చీరెలు; క్రేపు - జార్జెటు - లినన్ - సిల్కు చీరెలు; జాకెట్టు రకములు క్రొత్తగా వచ్చిన సరుకులు పెండ్లిండ్లకుగాను ప్రత్యేకముగా తగ్గింపుధరలకుతెప్పించి విక్రయించుచున్నాము.

యింకా

మిల్లు చీరెలు - ధోవతులు - వాయిల్సు - గ్లాస్కో మిల్లులు - షర్టింగులు - కోటింగులు సరసమైన ధరలకు మావద్ద లభించునని తెలుపుటకు సంతసించుచున్నాము.

★ నాణ్యమునకు - నమ్మకమునకు గ్యారంటీ ★

## రాయవరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# కొడవలూరు చెరువు రివిన్యూ మంత్రిచే పరిశీలన

## కమ్యూనిస్టుల తృప్తిపరచను కాంగ్రెస్‌వారిని దూరం చేసుకోడం తగదని రాజకీయ బాధితుల రాయబారం

### శిస్తుబకాయీకీలకు ఏప్రెల్‌వరకు వాయిదా యిప్పించాలని వెంకటగిరి శాసనసభ్యుని నివేదిక

రివిన్యూ మంత్రి మాణిక్యవేలునాయకర్ గారు 15 తేది నెల్లూరువచ్చి, తగాదాలోవున్న కొడవలూరు చెరువు భూములను పరిశీలించి, హరిజనుల, రాజకీయ బాధితుల అభిప్రాయాలను పరిశీలించి, 16 తేది మద్రాసుపోయారు.

15 తేది మధ్యాహ్నం 4 గంటలకు మంత్రిగారు, కలెక్టరు మున్నగు అధికార్లతో కొడవలూరుపోయారు. అచ్చట హరిజనుల తరఫున శాసనసభ్యుడు బస్వారెడ్డి శంకరయ్య, ఆయన మాట్లాడేది ఆయనకే తెలియని సోషలిస్టు శ్రీరమణయ్యగారలు మంత్రిగారికి నివేదిక సమర్పించి వారి వాదనను చెప్పుకున్నారు.

మంత్రిగారు హరిజనులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలపట్ల ప్రభుత్వం ఎప్పుడూ సానుభూతితో వుంటుందని, కాని చీటికి మాటికి అనవసర ఆందోళనచేసి ప్రభుత్వాన్ని బెదరిస్తే సహించదని, కొడవలూరు భూముల విషయంలో ప్రభుత్వం న్యాయంగా పరిష్కరించగలదని, తమకు యిల్పుందుకే సైనావుంటే తమ ప్రతినిధులద్వారా ప్రభుత్వానికి తెలుపుకో వచ్చునని సలహాయిచ్చారు.

తర్వాత కొడవలూరు గ్రామాధికార్లు ఏర్పాటుచేసిన టీపార్టీలో పాల్గొని, రాత్రి నెల్లూరు చేరారు.

16 తేది వుదయం రంగనాయకస్వామిదేవళం టవున్‌హాలులో నెల్లూరుజిల్లా వెనుకబడిన జాతుల సంఘం యిచ్చిన సన్మానాన్ని స్వీకరించారు. సన్మానసభకు మూడూరు మునిసిపల్ ఛెర్మన్ శ్రీ పనుపులేటి సిద్దయ్యనాయుడుగారు అధ్యక్షతవహించారు. కార్యదర్శి డాక్టర్ నాగేశ్వరరావు గారుసమర్పించిన సన్మానపత్రం—లో వెనుకబడిన జాతులకు చెందిన వ్యక్తి, మంత్రిపదవికి పోయినందుకు తమ హర్షాన్ని తెలియజేశారు.

మంత్రిగారు సన్మానానికి సమాధానం చెప్తూ, పరిపాలనా సౌలభ్యంకొరకు భాషారాష్ట్రాల విభజన జరగడం అవసరమేనని, కాని ఒకరొకరి మధ్య వైషమ్యం కూడదని, అందరూ భారతీయులనే సదృష్టి దృక్పథం అలవరచుకోవాలని సుడివిరి.

వెనుకబడిన జాతుల పురోభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, ఈ జాతులస్థితిగతులను సమగ్రంగా విచారించుటకు ఒక కమిషన్ నియమింపబడివుందని, వారికి వెనుకబడినజాతులకు సంబంధించిన వివరాలు సేకరించి నివేదించాలని సూచించారు.

ఇంటి కృష్ణరావుగారి వందన సమర్పణంతో సభ ముగిసింది.

ఈసభానంతరం మంత్రిగారు స్థానిక హాస్టళ్లకు పోయివచ్చారు.

తర్వాత ట్రావెలర్సు బంగళాలో మంత్రిగారికి రాజకీయ బాధితుల సంఘం తరఫున శ్రీ ఏ సి. సుబ్బారెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య ప్రభృతులు ఒక నివేదిక సమర్పించారు. కమ్యూనిస్టులను తృప్తిపరచుటకు రాజకీయ బాధితులను అనాదరంగా, చులకనగా చూడడం భావ్యంగాదని, దీనివల్ల ప్రభుత్వం అటు కమ్యూనిస్టు వ్యతిరేకతనపోదు, కాంగ్రెస్ వాదుల సానుభూతినిగూడా కోల్పోవును న్నదని స్పష్టంచేశారు. కొడవలూరులో భూమి యిచ్చిన వారందరూ నిరుపేద రాజకీయ బాధితులని, అందువల్ల వారి నోరుగొట్టడం అన్యాయమని నొక్కిచెప్పారు.

రాఘవయ్యగారు బంజరు భూముల విషయంలో ప్రభుత్వ విధానం విమర్శనీయమని, భూమి వికేంద్రీకరణం బదులు కేంద్రీకరణానికి యీ విధానం దారితీస్తుందని, యిది వినోబా విధానానికి కాంగ్రెస్ ఆశయానికి విరుద్ధమని, అందువల్ల ప్రభుత్వం యీ విధానాన్ని మార్చుకొని, పేదలకు లాభదాయకంగా మార్పుచేయాలని కోరారు.

తదనంతరం వెంకటగిరి శాసనసభ్యుడు శ్రీ పాతిరెటి వెంకటస్వామిరెడ్డిగారు రెండు నివేదికలను మంత్రికి అందజేశారు. అందులో తాలూకాలో అయిదేరాలు తక్కువున్న ప్రతిరైతుకు రూ 50 లు అప్పు యిప్పించాలని, వాల్లగాల పంటకుగూడా రెమిషన్ యిప్పించాలని, కోరారు. 1856 ఫసలీనుండి 1358 ఫసలీవరకు రైతులు బకాయీలు బాకీవున్నారని, వరుసగా ఆరుసంవత్సరాలు దుర్భరక్షామంగా పరిణమించి రైతులు చెల్లించుకోలేనందున వాయిదా కోరగా 1952 డిసంబరు ఆఖరువరకు ప్రభుత్వం వాయిదా యిచ్చిందని, కాని 1952 లో కూడా పంటలు పూర్తిగాపోయి రైతులు చెల్లించే స్థితిలో లేరని, యిప్పటికే రైతుల పశువులు జప్తుగావింపబడి, 16-2-58 తేది యీలం జరుగబోతున్నదని, అందువల్ల దీన్ని అపుతూ తాత్కాలిక వుత్తర్వు యివ్వవలసిందని, బాకాయీలు చెల్లించుటకు ఏప్రెల్ ఆఖరువరకు గడువు యిప్పించవలసిందని కోరారు.

మద్దూరు చిన్నారెడ్డిగారు ఉదయగిరి తాలూకా తక్కెళ్లపాడు ఎస్టేటు రెంగపట్టాల పూర్తి విచారణ జరపమని, క్షామనివారణ చర్యలు తక్షణం తీసుకోవాలని మంత్రిగారికి నివేదించాడు.

కొడవలూరు చెరువు భూముల తగాదా కోర్టులోవుంది. 15 తేది రాజకీయ బాధితులెవ్వరూ కొడవలూరు వెళ్లలేదు.

—సూ. వి.

4 వ వారము
విశాలాంధ్రఅంతటా దిగ్విజయంగా నడచు చున్నది



అశోకావారి
నా చెల్లెలు
జి. వరలక్ష్మి - రామశర్మ - చలం - అనసూయ - బలిజేపల్లి
— చక్రమియా రిలీజ్ —
వివరాలకు:- అశోకాపిక్చర్సు — మదరాసు. 4

## పంచాయితీ ఎన్నికలు

### జయంపు పంచాయితీ

గత 20 తేది జరిగిన పంచాయితీ ఎన్నికలలో నెడిచర్ల వెంకటస్వామిగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. మల్లిమాల బలరామరెడ్డి, మల్లారు చలపతి, సాజాం పెంచలయ్య, పార్లపల్లి నర్సారెడ్డి, వున్నం వెంకటయ్య, కంచాటి పేరయ్యగారలు సభ్యులుగా ఎన్నికయ్యారు.

### అక్కంపేట ప్రెసిడెంటు

11-2-53 తేది పంచాయితీ బోర్డుకు ఎన్నిక జరిగి, ముసునూరు నారపరెడ్డిగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

### తురిమెర్ల

11 తేది జరిగిన ఎన్నికలో మైపు లక్ష్మి నర్సారెడ్డిగారు ప్రెసిడెంటుగా, కోటంరెడ్డి కృష్ణారెడ్డి, కలవకూరు రాఘవరెడ్డి, గర్లపాటి సుబ్బయ్య, కొండాప్రి జయరామయ్య, కె. గంగయ్య, పి. లక్ష్మయ్యగారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

—కోటంరెడ్డి వెంకురెడ్డి.

### కోవూరు ఓటర్లకు

గత పర్యాయం కొందరు పార్టీభేదాలు, కులతత్వాలుపెట్టి, మనల నుపయోగించుకొని, వారి స్వార్థాలను నెరవేర్చుకొన్నారు ఈ దఫా అలాటివారి మాటలు వినకుండా అన్ని వార్డులలోకూడా ఏ కులానికిగాని, పార్టీకిగాని చెందిన వారైనా యోగ్యులైనవారికే 24 తేది నామినేషన్లు వేయించమని అన్నివార్డుల ఓటర్లకు నా విజ్ఞప్తి.

—గుండాల రమణయ్య.

### మదమనూరు

17 తేది జరిగిన ఎన్నికలో పోతల బలరామరెడ్డిగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

### విండమూరు

13 తేది జరిగిన ఎన్నికలో అన్యాయం జరిగిందని, తమ ప్రతినిధులను రానివ్వకుండా దమేగాక, కరకు ఎవరికెన్ని ఓట్లు వచ్చింది కూడా ప్రకటించలేదని, ఇది ఎలక్షన్ ఆఫీసరు చేసిన పోకిరితనమని వెంకటాద్రినాయుడు వర్గం ఆరోపిస్తున్నది. ఆశేమిటో విచారించాదేయ్యా!

### పల్లామల్లి

ఒంగోలు తాలూకా పల్లామల్లి పంచాయితీకి గత 23 తేది జరిగిన ఎన్నికలో రావుపాటి కొండయ్యచౌదరిగారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరు లోక్‌పార్టీ అభిమానులు.

—కి. వి.

## మార్చిలో జరిగేపంచాయితీ బోర్డు ఎన్నికలు

నెల్లూరుజిల్లా వార్తురేంజిలో మార్చిలో జరుగబోయే పంచాయితీ ఎన్నికల తేదీలు దిగువ యిస్తున్నాము.

మేజరు పంచాయితీ బోర్డులు:- కోవూరు 10 తేది, బుచ్చి 17 తేది.

మైనర్ పంచాయితీ ఎన్నికలు కావలి తాలూకా:- బిట్రగుంట 2

కందుకూరు:- వందవవరం 2, ముప్పవరం 4,

● కొనసాగింపు 9 వ పేజీలో

# 'నేను కాంగ్రెసులోకి వస్తానో రానో నాకే తెలియదు'

## నెల్లూరులో ప్రకాశంగారి ఉద్ఘాటన

### మద్రాసు తెలుగు దినపత్రికలపై దుమ్ము: తనపత్రికను ప్రోత్సహించవలసిందిగా విజ్ఞప్తి

ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు 17 తేది వుదయం నెల్లూరు విచ్చేశారు. వారితోకూడా మోతే నారాయణరావు ప్రభృతులుకూడా వున్నారు.

మధ్యాహ్నం జిల్లా పార్టీ సభ్యుల సమావేశం జరిగిందట. అందులో జిల్లాపార్టీ తాత్కాలిక కార్యవర్గం ఏర్పాటుచేయబడిందని, శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షులుగా, బెజవాడ పాపిరెడ్డిగారు వుపాధ్యక్షులుగా, కోట వెంకటరంగంగారు కార్యదర్శిగా, నిర్ణయింపబడ్డట్టు తెలుస్తున్నది.

సాయంకాలం కాలేజి మైదానంలో బహిరంగ సభ జరిగింది. శ్రీ మోతే నారాయణరావుగారు అధ్యక్షతవహించారు.

అధ్యక్షులు నారాయణరావుగారు శ్రీరాములుగారి వుపవాసం, వారి మరణం, దాని పర్యవసానంగా ఆంధ్రలో కలిగిన ప్రజాందోళన వివరిస్తూ "జనవరి 16, ఆతర్వాత జరిగింది అహింసతో కూడిన వుద్యమం" అన్నారు. "ఆంధ్రరాష్ట్ర అవతరణ శ్రీరాములు పెట్టిన భిక్షగాని, నెహ్రూ పెట్టిన భిక్షకాదు" అనికూడా అన్నారు నారాయణరావుగారు. ఆ తర్వాత మద్రాసుతోకూడిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తన సంతోషాన్ని వెలిబుచ్చిన వెంకట్రావుగారి ప్రకటనను విమర్శించారు. మద్రాసు విషయంలో కమ్యూనిస్టుల ధోరణినికూడా తాకీ తాకనట్లు ప్రస్తావించారు. మద్రాసులో వున్న రెండు తెలుగు దినపత్రికలు ఆంధ్రులకన్యాయంచేస్తున్నాయని, అందువల్లనే ప్రకాశంగారి సంపాదకత్వాన దినపత్రిక వెలువడబోతున్నదని, అందరూ దాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రరాష్ట్ర విషయములో వ్యవహారాలు సక్రమంగా సాగకపోతే, మళ్ళీ జనవరి 16 నాటి సంఘటనలాంటివి తిరుగా ఎదుర్కోడానికి సిద్ధంగా వుండాలని హెచ్చరించారు.

తర్వాత పంతులుగారు చాల కొద్దిసేపు మాట్లాడారు. ఎప్పుడూ 150 నిముషాలకు తక్కువ మాట్లాడి ఎరుగని ఆంధ్రకేసరి, ఈదఫామాత్రం ముప్పయి నిముషాలతో ముగించారు. ఆయన వుపన్యాసమంతాకూడా మద్రాసు తెలుగు దినపత్రికలను తూర్పారబట్టడానికి సరిపోయింది. అసలు ఆయన ఈ పర్యటన, వుపన్యాసాలుకూడా రాబోయే తన దినపత్రిక ప్రచారానికేనని పంతులుగారు స్పష్టంచేశారు.



మద్రాసు నగర విషయం ప్రస్తావించి, తమిళులు బందిపోటు దొంగలవలె వ్యవహరిస్తున్నారన్నారు. శ్రీరాములుగారు ప్రాయోపవేశం చేస్తుంటే, "ప్రధాన మంత్రినని చెప్పుకొనే సన్యాసి (రాజాజీ)" ఒక్కసారైనా పోయి చూడలేదని విమర్శించారు. శ్రీరాములు మరణ సమయంలో సి. ఆర్. సిటీలోలేకుండా కరువు పేరుతో కోయంబత్తూరుకు పోయినాడని విమర్శిస్తూ "నేను ఈ తట్టుకు వచ్చాను, వాడు ఆతట్టుపొయ్యాడు" అన్నారు. జరిగే పనిని చెడగొట్టేది యిష్టంలేక తాను ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో మౌనం వహించానని ఉద్ఘాటించారు. కళా వెంకట్రావుగారు తమ నివేదికలో ఆంధ్రకు 50 కోట్లు పరిహారంరావాలని కోరితే, తాను 80, 90, కోట్లు రావాలని వుంటుందని తెలియచేశానని పంతులుగారు వెలిబుచ్చారు.

"నేను కాంగ్రెసులోకి వస్తానో రానో నాకే తెలియదు. కాని కాంగ్రెసును బాగు చేయాలనే వాళ్ళల్లో నేనొకణ్ణి. కమ్యూనిస్టులను లోంగి చూచాను, ఒక్క నెలగాదు, పది మాసాలపాటు. నా పేరును, నా వ్యక్తిత్వాన్ని వాళ్ళు బాగా వినియోగించుకున్నారు. ఇప్పుడు ప్రజా సోషలిస్టుపార్టీని అర్గనైజ్ చేయడానికి వచ్చాను. అది మట్టిలో కలిసిపోయే స్థితిలో వుంది. డబ్బు కావాలి. మీ జిల్లానుండి పది వేలయింది వసూలుచెయ్యగావాలి" అని కోరారు ప్రకాశంగారు.

తన పర్యటన తాను 26 తేది నుండి తేబోతున్న 'ప్రజాపత్రిక' కు ప్రజలసహాయాన్ని అర్థించుటకు వుద్దేశింపబడిందని, మద్రాసునుండి వెలువడే రెండు తెలుగు "దొంగ పత్రికల"ను అణా యిచ్చి కొనే బదులు, ప్రజల కొరకు వుద్దేశింపబడ్డ తన పత్రికను కొనవలసిందిగా కోరారు. అంతకుముందు ఈ పత్రికలు ప్రభుత్వానికి అమ్ముడుపోయాయని, అడ్వర్టయిజుమెంట్లు, డబ్బుతీసుకొని అవి ప్రభుత్వానికి అనుకూలంగా వున్నాయని ప్రకాశంగారు మద్రాసు పత్రికలపై ఆరోపణగావించారు. "నా పత్రిక మీ కేమి సహాయంచేస్తుంది" అని పంతులుగారు శ్రోతలను పలుమార్లు అడిగారు గాని వుత్సాహకరమైన సమాధానం ఎవ్వరివద్దనుండీ రాలేదు.

నెల్లూరులో పోలీసు మదమెక్కి నలుగురు బిడ్డలను కాల్చిచంపారని పంతులుగారు తన వుపన్యాస ధోరణిలో అన్నారు.

మండవ రాజారావుగారు తాను పంతులుగారిపై ఆంగ్లంలో వ్రాసిన ప్రశంసా పద్యాలు సభా ప్రారంభంలో చదివారు.

—మా. వి.


## 'జమీన్ రైతు' ఉగాది కానుక

డాబు డంబాలులేని రైతుబిడ్డమాదిరి **16—3—1953** తేది వెలువడుతుంది

చిత్రగుప్తుని పంచాంగం - నూతనవత్సర బిరుదావళి - ఆంధ్ర ప్రముఖుల వ్యాసాలు, ఆకర్షణీయమైన ముఖచిత్రం - వ్యంగ్య చిత్రాలు అనేకమైన బొమ్మలు మా ప్రత్యేక సంచిక నలంకరిస్తాయి.

సంచిక ¼ డెమ్మీ (బుక్ సైజు) లో వుంటుంది.

ప్రకటనదార్లకు మంచిఅవకాశం

వివరాలకు : మేనేజరు, జమీన్ రైతు, నెల్లూరు

## చిత్రసమీక్ష

### ★★★ కోడరికం

# పట్టభద్రుల చేత కూలిపనులు చేయించి విశ్వవిద్యాలయాల్ని అవమానపరచారు!

[illegible]



'మంజరి' లో, ఒకదృశ్యం.

# కథ పేలవంగావుంది!

[illegible]

# ఎంతగొప్ప అనువాదం!

[illegible]

# ★ ప్రశ్నోత్తరావళి ★

అన్నిప్రశ్నలు సినీపడిటర్, ఆంధ్రపత్రిక, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను. —సం ఖ. రై.

[illegible]



టి. కె. పార్థసారథ్యార 'మాలతి' చిత్రంలో [illegible] సత్యనారాయణమూర్తి, కోటేశ్వరరావు.

## సినిమావార్తలు ★ ★ ★

# అతనొక దగుల్బాజీ-అతన్నే నమ్మిందామె

[illegible]



'నాయిల్లు' లో, ఆదర్శదంపతులు.

# సినీ ఆర్టిస్టుల యూనియన్

[illegible]

# నెల్లూరు చుట్టుపట్ల

**విమర్శకుడు**

వెంకటరెడ్డి:- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రరాష్ట్రసంఘానికి శ్రీ వెంకటసుందరరామిరెడ్డిగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అభినందిస్తున్నాము.

◆ ◆ ◆

పెద్దాసుపత్రి:- నిర్లక్ష్యంగా వున్న మన పెద్దాసుపత్రికి నెల్లూరు దాతలు జీవంపోస్తున్నందుకు సంతోషిస్తున్నాము. సన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారు పిల్లలవార్డు నిర్మాణ వాగ్దానానికి ప్రభుత్వ అంగీకారం వచ్చిందట. ఇది సుమారు 6 వేల ఖర్చు.

ఆర్. వి. జె. కృష్ణారెడ్డిగారు 25 వేల విరాళంతో ఒకవార్డు కట్టిస్తానని వాగ్దానం చేశారటగాని దానికి ప్రభుత్వం దగ్గరనుండి యింకా అనుమతి రాకపోవడం శోచనీయం. 'శుభస్యశీఘ్రం!' అన్నారు పెద్దలు.

◆ ◆ ◆

సంతాపవార్తలు:- నాయుడుపేట నిజమైన కాంగ్రెసు సేవకుడు, నిరాడంబరజీవి శెట్టిపల్లి కోటయ్యగారు యీ నెల 8 తేదీన హృద్రోగంతో మరణించాడట. వీరి కుటుంబ ఆప్తమిత్రులందరికీ మా సానుభూతి.

బుచ్చిరెడ్డిపాలెం అత్తిపల్లి పట్టాభిరామిరెడ్డిగారు యీ నెల 15 తేదీన గుండె జబ్బుతో మరణించారట వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఒక మగబిడ్డ కలరు. వీరి భార్య పరమపూర్ణ వరసమ్మ రెడ్డిగారి పుణ్యలోకార్థం ఏదయినా సత్కార్యంచేయుగాకయని కోరుచున్నాము.

◆ ◆ ◆

కొడవలూరు రాజకీయ బాధితులభూములు:- మొన్న రివెన్యూమంత్రిగారువచ్చి రాజకీయ బాధితులకు హరిజనులకుమధ్య వివాదగ్రస్తంగా వున్న భూములను తనిఖీచేసి యిరుపక్షాల వాదాలు వినిపోయి రాజకీయ బాధితుల భూములు రద్దుచేస్తున్నట్టు ప్రకటించారు. ఇంతటి తెలివితక్కువ నిర్ణయం మరొకటుండదేమో.

రాజకీయ బాధితుల్లో పాతుగు పాదుగు చేతులవారైన పొట్లూరు శేషురెడ్డి, తెన్నేలకంటి రాఘవయ్య, మన్నేపల్లి హనుమంతరావు, బెజవాడ సుబ్బరామిరెడ్డి మున్నగు బడాబడా పెద్దలంతా ముందుగానే తమ పలుకుబడులను వినియోగించి భూములు సంపాదించుకున్నారు. మాటికిలేని నిరుపేదలైన రాజకీయ బాధితులను అడవిలో వదలిపెట్టారు. ఇంతకంటే ఘోరం మరొకటుంటుందా?

◆ ◆ ◆

తిరుపతి వెంకటకవుల వర్ధంతి:- నెల్లూరు ఆంధ్రకళావాణి చెళ్ళపిళ్ళ వేంకటావధానులు పరమపదించిన దినాన్ని పురస్కరించుకొని శివరాత్రి పుణ్యకాలంనాడు తిరుపతి వెంకటకవుల వర్ధంత్యుత్సవాన్ని జయప్రదంగా జరిపారు. పిపాసులందరూ వారి కవితా రసామృతాన్ని కొసకొట్టకలది ఆస్వాదించారు.

◆ ◆ ◆

ఆంధ్రపత్ర పాటకచ్చేరి:- 15 తేదీ రాత్రి మద్రాసు హిందూపత్రిక సహాయసంపాదకులు శ్యామారణ్యంగారి కుమార్తె శ్రీ సుబ్బలక్ష్మిగారి పాటకచ్చేరి ప్రాధ్యంగా వుండినది. శ్రీ మునికొండ వెంకట్రామయ్యగారి శిష్యురాలే అనిపించుకున్నది. మోహనభైరవి రాగాలాపనకు రసికులుకూడ సభంతాకూడ తన్మయులైనారు. అద్వైతాంతట అప్పగాల రామనాథంగారి సహీమణీ ఫిడేలు వాయిద్యం ఆమెసంగీతానికి దోహదమిచ్చింది. రామయ్యగారి మృదంగంకూడా అనుసరించింది.

---


నెల్లూరు శేషుమహల్లో

నేడే చూడండి!




రాజా ప్రొడక్షన్సు

పుట్టిల్లు

డైరెక్షన్ డాక్టర్ రాజారావు


## ఊళ్ళపాలెం ఎలెక్షన్
## బింగినపల్లె కూలీల అవస్థ

పంచాయతీ ఎలక్షన్ ప్రజలందరికీ లాభదాయకమని అందరూ అంటుంటే బింగినపల్లె కూలీజనమాత్రం దుఃఖపడవలసిన జాతకం మా నెత్తిపైన వ్రాసింది. పాకల ఉప్పుఫ్యాక్టరీలో ఊళ్ళపాలెం వర్తకులు, బింగినపల్లె బండ్ల వర్తకుల కూలిజనం కలిసి మమేకంగా చాలా సంవత్సరాలుగా కాలం గడుపుతున్నాము. లాభపడేవాళ్ళు స్వంతదారులు, వర్తకులు. అయితే బింగినపల్లె బండ్లవాళ్ళు, కాలిబేవాళ్ళు కూలీలు మున్నగువారు తమ పిత్రార్జితంగానే స్వంతంగానే, కూలిపాటు అనుభవిస్తున్నాము. ఇప్పటివరకు బండ్లవాళ్ళనుగాని, కాలిబేవారినిగాని, యితర కూలీజనాన్ని, ఇతర చోట్లనుంచి పిలిచేవాడుకూడ ఆనాదినుంచీ లేదు. ఇప్పుడు మార్చి 7 తేదీ ఎలక్షన్ నిర్ణయమైంది అధ్యక్షుడుగా ఊళ్ళపాలెం వ్యాపారస్థుడయిన శ్రీ కోట లక్ష్మీనరసింహంగారు నిలబడదలచి బింగినపల్లెలో ఆనాదిగావుంటున్న సుమారు 100 బండ్లవాండ్లను, తక్కిన కూలీలనున్నూ, ఎక్కువ ఒత్తిడిచేయడం ఓటుయిస్తేనేగాని, బండ్లుగాని, కూలీలనుగాని పిలువము అని భయపెట్టారు. అయ్యో! ఓటు హక్కు మా అన్నంలోకి వచ్చిందిగదా? మాకెవరు నచ్చితే వారికిస్తామని ఎంత ఒద్దికోని చెప్పుకున్నా మా మాటలు త్రోసివేసి మమ్ములను నిర్దాక్షిణ్యంగా త్యజించి బయటనుంచి బండ్లవాండ్లను తెచ్చుకోవడము ప్రారంభించారు. అంతే మేము ఆ వచ్చినవారినంతా రావద్దని ప్రతిమాలుకొని నమస్కారాలుచేస్తే కనికరించి కొంతమంది వెనక్కు వెళ్ళారు. తర్వాత పోలీసు రిపోర్టులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రావడం, విచారణ తతంగమంతా జరిగింది. సర్కిల్ వర్తకులతో మామూలు ప్రకారమే పాత బండ్లవాండ్లను తేబర్లను పిలిచి పనిచేయించుకోమని వారికి, మాకు చెప్పిపోయినారు. వారిదగ్గర పనిలేదని, పోలీసువారుపోయినతర్వాత మామూలు ఖరీదారులే మమ్ములను బహిష్కరించి ఓటిస్తేగాని మీకు పనులుచెప్పము అని నానాబాధలుపెడుతున్నారు. ధనవంతుల యిష్టప్రకారం మేము ఓటుచేస్తే ఈ వర్తకుల బగ్గిరా చేతుల్లో నుగ్గునుగ్గయిపోతాము. అట్లా చేయకుండా మాకు వ్యతిరేకవర్గంవారిని ఎన్నుకుంటే సదా బానిసలమై నానాదుర్గతులపాలై పోతాము. మాకేదీ తోచక మా వూర్లోని 300 కూలీల కుటుంబాలు యీ పంచాయితీ ఎలెక్షన్ యెందుకొచ్చిందిరా దేవుడా అని దుఃఖాన కొంగుచేసి కొనియేడుస్తున్నాము వాండ్లకేమి! కష్టమున్న ధనము ఖర్చుపెట్టి మామీద దండెత్తితే దానికి ఆ అమ్మగూడ అనుమతిస్తుంది. అన్నిటికీ ఆధారంలేనివాండ్లము మేమేంగదా? కావున అధికారులున్నూ, పెద్దలున్నూ మమ్ములనుగ్రహించి మా నోటికాడ కూడు మాకు దక్కేట్టు చేయవలసిందిగా కోరుచున్నాము.

—బింగినపల్లి కూలీలు

## ముఖ్య వార్తలు

( 4 వ పేజీ తరువాయి )

ఇక 1951 లో నియమింపబడిన ఫైనాన్సు కమిషన్ నివేదిక ప్రకటింపబడింది. ప్రభుత్వ ఆమోదాన్ని పొందింది. కేంద్ర రివిన్యూనుండి ఇదివరకు 65 కోట్లు మాత్రం అందుతుంటే ఈ కమిషన్ సూచనల మూలంగా 86 కోట్లు వస్తుంది. దీనికి మాజీ కేంద్రమంత్రి కె. సి. నియోగి అధ్యక్షుడు,

\+ + +

పార్లమెంటులో 1953–54 రైల్వేబడ్జెటు ప్రవేశపెట్టబడింది. ఈసంవత్సరంలో రాగల ఆదాయం అంచనా 272 కోట్లా 28 లక్షలు. గత సంవత్సరం 282 కోట్లా 16లక్షలు వస్తుందని అంచనావేయగా, 269 కోట్లా 55 లక్షలు మాత్రం వచ్చింది. ఈ సంవత్సరం 9 కోట్లా 31 లక్షలు మిగులుగుండునని అంచనా.

---


## శ్రీ వాణి ట్యుటోరియల్ స్కూలు, మంటపాలవీధి–నెల్లూరు.

మార్చి 2 తేదినుండి ఆంధ్రామెట్రిక్ సబ్ జూనియర్ - జూనియర్ - సీనియర్ తరగతులు, సెప్టంబరు - మార్చి [54 సం॥రం] పరీక్షలకు ప్రారంభమగును. S. S. L. C కి సమానము 3-వ తరగతినుండి, 6-వ ఫారం వరకు చదివినవారు చేరవచ్చును. తగిన సలహాలు, వివరములకు: 2 అణా స్టాంపులతో వ్రాయుడు. హాస్టలుఏర్పాటు గలదు.

–D. Srinivasa Rao - Director.


## గురజాల డి॥ ము॥ కోర్టులో

O. S. No. 433 of 1952.

గంగుల రామమ్మ ... —వాది.

(1) దొడ్డపు బంగారు
(2) బొడ్డువర్ల రామకృష్ణయ్య } —ప్రతివాదులు

వాది ప్రతివాదులపైన దావావెయ్యబడి ఆస్థిని స్వాధీనం నిమిత్తం దావావేసి దావా సమనులు 2-వ ప్రతివాదికి ఎన్ని పర్యాయములు చేసినను ముట్టియుండనందున పత్రికలో ప్రచురించుటకు గాను 10–3–53 తేదికి వాయిదా వేసియున్నారు గనుక ఆక్షేపణలున్న యెడల వాయిదాలోగా పగలు 10 గం॥కు హాజరై పై కోర్టువారితో మనవిచేసుకోవలెను.

—దిడుగు చంద్రశేఖరరావు,
వాదిఅడ్వొకేటు.

## గుడివాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 238 of 1951. E. P. 238 of 1952.

సేటు అంబాలాల్‌ధార్‌మల్ & కంపెనీ - గుడివాడ. } —వాది.

(1) యర్రంశెట్టి కృష్ణమూర్తి
(2) యాదంరెడ్డి వెంకటరత్నం } —ప్రతివాదులు

యీదిగువ వుదహరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్థిని పై కోర్టువారి వలన 2–3–1953 తేది పగలు 11 గం॥ లకు వేలంవేయబడును. గాన కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- కృష్ణా జి॥ ముదినేపల్లి సబురిజిస్ట్రారువారి యిలాకా వాడపల్లి గ్రామములోని 2-వ ప్రతివాది యాదంరెడ్డి వెంకటరత్నం గా॥ వేలము కావలసిన స్థిరాస్థి వివరము:- R. సర్వే 297/A, యక 13–43 ట్లు కొరివల్లా భూమి.

—వెల్లూటి వెంకట్రావు-వాదిఅడ్వొకేటు.





నెల్లూరు వినాయక
విజయవాడ జై హింద్
రాజమండ్రి-శ్రీరామ
గుంటూరు న్యూ సిటీ
విజయనగరం అశోక్
విశాఖపట్నం_సెలెక్టు
కాకినాడ – మెజస్టిక్
మచిలీపట్నం అశోక్
తెనాలి — స్వరాజ్
ఏలూరు గోపాలకృష్ణ
భీమవరం వెల్‌కమ్
సికిందరాబాద్ రాజేశ్వరి
హైదరాబాద్ – దీపక్
వరంగల్లు మార్కండేయ
అనంతపూరు రఘువీర్
కర్నూలు–రాధాకృష్ణ
కడప — రౌనక్
బళ్ళారి — స్టార్
పొద్దుటూరు రౌనక్


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.